telugubooks

# సలహా

ఒక పిల్లి బాగా ముసలిదై పోయింది. ఎలుకల్ని వేటాడి పట్టుకునే ఓపిక దానికి లేకుండా పోయింది. దాంతో ఏవైనా జిత్తులతో ఎలుకల్ని పట్టుకోవాలని తెగ ఆలోచించసాగింది. ఆఖరికి దానికి ఒక ఆలోచన వచ్చింది. వెనుక కాళ్ళతో ఓ కర్రని పట్టుకుని కిందికి వ్రేళ్ళాడసాగింది.

అలా వేళ్ళాడుతుంటే అది చూసి ఏదో అనుకుని ఎలుకలు అటుగాపోతాయి, అప్పుడు వాటిని పట్టుకోవచ్చని దాని ఆలోచన. అది అనుకున్నట్లుగానే కొన్ని ఎలుకలు అటుగా వచ్చాయి.

ఏదో సంచి వేలాడుతోందనుకున్నాయి. ఆ సంచి చివర పిల్లి తల ఉండడం వాటికి ఆశ్చర్యాన్ని కలిగించాయి. ఆ ఎలుకలలో ఓ ముసలి ఎలుక ఉంది. అది పిల్లుల వేషాల్ని ఎన్నిటినో చూసింది. అందుకే వెంటనే విషయాన్ని గ్రహించి ఎలుకలన్నింటినీ చాటుకు తీసుకెళ్ళి నిలబెట్టి చూస్తుండమని చెప్పి తను సర్రున కర్ర మీద నుండి పాక్కుంటూ పోయి పిల్లి వెనుక కాళ్ళని కొరికింది.

అంతే! పట్టు తప్పి కింద పడింది పిల్లి. పగలబడి నవ్వుతూ పక్కకి తప్పుకున్నాయి ఎలుకలు.

అందుకనే పెద్ద వాళ్ళ సలహాలను ఎప్పుడూ వింటూ ఉండాలి.



Stories for kids- Hudnreds of telugu books.. Just a click away- www.telugubooks.tk
Listen telugu audio books online.
Free telugu books. Telugu Pdf books online…